Code No. 10297

**FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE**

**B.A, B.Com, B.B.A, B.Sc & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

**May / June - 2018**

**SUBJECT : TELUGU (Second Language)**

**Paper - II**

Time : 3 Hours **విభాగము - ఎ (5×4 = 20 మార్కులు)** Max Marks : 80

సూచన : ఈ క్రింది ప్రశ్నలలో **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. క్రింది **నాలుగు** పదాలను విడదీసి సంధిపేర్లు వ్రాయండి

   1. జలాభిషేకము 2. సుగుణోత్తమ 3. చేతికిచ్చి 4. ప్రత్యక్షము

2. ఈ క్రింది **రెండు** సంధులకు లక్ష్య లక్షణ సమన్వయం చేయండి

   1. త్రికసంధి 2. గసడదవాదేశసంధి

3. ఈ క్రింది **నాలుగు** సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి ఏ సమాసాలో తెల్పండి

   1. వాగ్భూషణం 2. పూవుదండ 3. అసాధ్యము 4. వైకుంఠపురము

4. ఈ క్రింది **రెండు** సమాసాలకు లక్ష్య లక్షణ సమన్వయం చేయండి

   1. విశేషణపూర్వపద కర్మ ధారయము 2. ద్విగుసమాసం

5. సినారె (సి. నారాయణ రెడ్డి) గూర్చి తెలుపుము

6. పేర్లు గుర్తుంచుకోవడంలో సమస్యలు కొన్ని తెల్పుము

7. **జతపరచండి:**

| | | |
|---|---|---|
| 1. మొల్ల | ( ) | ఎ) పేర్వారం జగన్నాథం |
| 2. జ్ఞాన పీఠ్ అవార్డు | ( ) | బి) భాగవతం |
| 3. సుభాషిత త్రిశతి | ( ) | సి) కౌముది |
| 4. రోడ్డురోలర్ | ( ) | డి) యశోదారెడ్డి |
| 5. షంసుద్దీన్ | ( ) | ఇ) సి. నారాయణ రెడ్డి |
| 6. మా ఊరి ముచ్చట్లు | ( ) | ఎఫ్) రామాయణం |
| 7. నెల్లూరికేశవస్వామి | ( ) | జి) యుగాంతం |
| 8. గజేంద్రమోక్షం | ( ) | హెచ్) భర్తృహరి |

8. ఈ క్రింది వాక్యాల ఆధారంగా ఒక చిన్న కథను ఊహిస్తూ వ్రాయండి

   "కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు. ఆనంద్ బాగా కష్టపడతాడు. ఏదో ఒకరోజు అనుకున్నది సాధిస్తాడు. మంచివారికి ఎప్పుడూ మంచే జరుగుతుంది."

OUR STUDYS
WWW.OURSTUDYS.COM
OU - 1057

**విభాగము - బి (5×12 = 60 మార్కులు)**

అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి

9. విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
   విద్యయశస్సు భోగకరి, విద్యగురుండు, విదేశబంధుడున్
   విద్య విశిష్టదైవతము, విద్యకు సాటి ధనంబులేదిలన్
   విద్యనృపాల పూజితము, విద్య నెఱుంగనివాడు మర్త్యుడే

లేదా

Code No. 10297

రవికుల వార్ధి చంద్రుడగు రామునిసేమము చాలవింటి నా
వివిధము లైనపాట్లు పృథివీ పతికిం దగజెప్పగల్గె నే
నవిరళ భంగి నీ వలన నచ్చుగ నే నుపకార మేమియుం
దవిలి యొనర్పలేను వసుధాస్థలి వర్థిలు బ్రహ్మకల్పముల్.

10. ఈ క్రింది సందర్భములలో **అ** - భాగం నుండి రెండింటికీ, **ఆ** - భాగం నుండి రెండింటికి వ్యాఖ్యలు వ్రాయుము.

**అ - భాగం**

1. కలదు కలండనెడు వాడు కలడో లేడో
2. పగ దీర్పక వచ్చుట ఉచితంబు కాదు
3. మూర్ఖుల మనసు రంజింపరాదు
4. ప్రకృతి సిద్ధ గుణంబులు సజ్జనాళికిన్

OUR STUDYS
WWW.OURSTUDYS.COM
OU - 1051

**ఆ - భాగం**

1. ఈ బికారి బ్రతుకు లెన్ని నాళ్ళు
2. అంతాభద్రం అంటూ ఎంతకాలమీ సూక్తులు
3. గీత శిల్పి వెళ్ళిపోయాడు
4. ఏ లక్ష్యానికి కట్టువడక బ్రతుకీడ్చుకుపోతే ఏం లాభం

11. సుభాషితాలలో కవి వివరించిన నీతులు కొన్ని తెల్పుము

**లేదా**

గజేంద్రుడు భగవంతుని ప్రార్థించిన విధము తెల్పుము

12. రోడ్డురోలర్ కవిత ద్వారా జగన్నాథం గారు సమాజానికిచ్చిన సందేశమేమి?

**లేదా**

అంతర్నాదంలో దాశరథి గారు ప్రకటించిన ఆత్మవిశ్వాసాన్ని తెల్పుము

13. సీతక్క, ఎంకన్నల మూగ ప్రేమను గూర్చి తెల్పండి

**లేదా**

చంద్రపాలెం గూర్చి కృష్ణశాస్త్రిగారు చెప్పిన విశేషాలేవి?

*******